

వట్‌పల్లి: భరతమాత, స్వాతంత్య్ర సమరయోధుల వేషాధారణలో చిన్నారులు



పటాన్‌చెరు: జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు



నారాయణఖేడ్: జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నాయకులు



పటాన్‌చెరు టౌన్: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న నీలం మధు, నాయకులు

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయజెండాలను ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అదేవిధంగా పలుచోట్ల ర్యాలీలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



జహీరాబాద్: క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



సంగారెడ్డి మున్సిపాలిటీ: గ్రంథాలయంలో జెండాకు వందనం చేస్తున్న చింతా ప్రభాకర్



సంగారెడ్డి మున్సిపాలిటీ: జాతీయజెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



వట్‌పల్లి: క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్



ఝరాసంగం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నారాయణఖేడ్: జాతీయజెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్



సదాశివపేట: మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ జయమ్మ



సదాశివపేట పట్టణంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



రామచంద్రాపురం: జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు



పటాన్‌చెరు టౌన్: గీతం విద్యాలయంలో పరేడ్ చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు



జిన్నారం: బొల్లారంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

క్లుప్తంగా

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పట్టణంలోని శాస్త్రీనగర్‌లో మంగళవారం రూ.12లక్షలతో రజక సంఘం భవనం, రూ.2కోట్లతో మోడ్రన్ ధోబీ ఘాట్, రూ.75లక్షలతో శాస్త్రీనగర్, చాంద్‌ఖాన్‌పల్లి, బతుకమ్మకుంట, రాయిపల్లి రోడ్‌లో శ్మశానవాటికల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం గోసాయిపల్లికి చెందిన అంజమ్మకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేశారు.

రక్తదాన శిబిరం



నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లోని ప్రాంతీయ ఆస్పత్రిలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖేడ్ బ్లడ్‌డోనర్స్ గ్రూపు ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 55మంది దాతలు రక్తాన్ని దానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బ్లడ్‌డోనర్స్ గ్రూపు వ్యవస్థాపకులు ముజాహెద్‌చిస్తీ, ఓంప్రకాష్, సంతోష్‌రావు పాటిల్, బిరాదర్ శివ, కొటారి నర్సింహులు, సంజీవ్, చిరంజీవి, వైద్య సిబ్బంది రాజేష్, సత్యనారాయణ, ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి

- రిటైర్డ్ ప్రొఫెసర్ కంచె ఐలయ్య
- సాకే భారతికి చెక్కు అందజేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సొసైటీ ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రొఫెసర్ కంచె ఐలయ్య షెపర్డ్ ఆడిటోరియం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డాక్టర్ సాకే భారతిని ఘనంగా సన్మానించి రూ.లక్ష చెక్కు అందజేశారు. అనంతరం కంచె ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో మాట్లాడడం ద్వారా ప్రావీణ్యతను సాధించవచ్చన్నారు. పేద విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న అమృతసత్తయ్య కొల్లూరు ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కొల్లూరి సత్తయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో కష్టాలు అనుభవించి పేదరికం నుంచి వచ్చిన డాక్టర్ సాకే భారతి పీహెచ్‌డీ పూర్తిచేయడం ఆనందంగా ఉందని, ఆమెకు నెల రోజులపాటు ఇంగ్లీష్ భాషలో శిక్షణ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీఎస్పీ ఇన్‌చార్జి బాలయ్య, ప్రొఫెసర్ సుదర్శన్, మణికంఠ, న్యాయవాది శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ బహూకరణ



ప్రధానోపాధ్యాయురాలు దేవిసింగ్ రాథోడ్‌కు టీవీ బహూకరిస్తున్న దాతలు

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని రాయిపల్లి తండాకు చెందిన గిరిజన పుత్రులు పాఠశాలకు డిజిటల్ క్లాసుల నిర్వహణ నిమిత్తం టీవీ బహూకరించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం తండాకు చెందిన చంద్రుచవాన్, అరవింద్ జాదవ్‌లు సొంత డబ్బుతో 40 సెంటిమీటర్ల స్మార్ట్ టీవీని కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవిసింగ్ రాథోడ్‌కు అందజేశారు. అనంతరం టీవీ బహుకరించిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కీరుచౌవాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని పెద్దకంజర్ల గ్రామానికి చెందిన ఎస్‌ఎంఆర్ యువసేన సభ్యుడు సార లక్ష్మణ్ తన జన్మదినం సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణతల్లి విగ్రహాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత నీలం మధు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎస్‌ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు నరేష్‌రెడ్డి, మల్లేష్, చిత్తరి, లక్ష్మణ్, గ్రామపెద్దలు, ఎస్‌ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నీలం మధు

నగదు, పురస్కారాలు ప్రదానం



జిన్నారం: విద్యార్థులకు చెక్కులు అందజేస్తున్న నాయకులు

పటాన్‌చెరు: మండల పరిధిలోని ఘనపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఎంపీటీసీ బాసిరెడ్డి మీనాచంద్రశేఖర్‌రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. పాఠశాలలో 19మంది విద్యార్థులు గతేడాది 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించడంతో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నగదును అందించినట్లు తెలిపారు.

మల్‌చెల్మ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో..

జహీరాబాద్ టౌన్: మండల పరిధిలోని మల్‌చెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి ఫలితాల్లో ముగ్గురు టాపర్లకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పాండురంగారెడ్డి, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు, పురస్కారం అందజేత

కోహీర్(జహీరాబాద్): మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో పుట్టి పెరిగి విదేశాల్లో స్థిరపడిన చెర్ల అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి తమ తండ్రి రాంరెడ్డి పేరిట చెర్ల రాంరెడ్డి మెమోరియెల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం చెర్ల అంజిరెడ్డి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో ప్రతిభవంతులైన విద్యార్థులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కోహీర్‌లో..

విద్యార్థులకు ఆర్థికసాయం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని కొడకంచి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు రూ.25వేల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ శివరాజ్ అందజేశారు.

ప్రశంసాపత్రాలు అందచేత

మనూరు(నారాయణఖేడ్): మనూరు ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలో పదికి పది ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వివేకనందా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు, ప్రోత్సహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ**



నారాయణఖేడ్: నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ అధికారి శ్రీనివాస్ ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

◆ **కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ**

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 55 మందికి ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీఓ సుజాత, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

◆ **గొంగ్లూర్‌లో రక్తదాన శిబిరం**

పుల్‌కల్(అందోల్): స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గొంగ్లూర్ గ్రామంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంఘం సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి రాంచంద్రారెడ్డి, హెల్పింగ్ హ్యాండ్స్ సంఘం నాయకులు నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

◆ **మైక్‌సెట్ అందజేత**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్ మంగళవారం మైక్‌సెట్, సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి కోరిక మేరకు రూ.30 వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, జిల్లా గ్రంథాలయాల డైరెక్టర్ కుమార్‌గౌడ్, నాయకులు కృష్ణకాంత్, ఖదీర్, ఐలేష్ యాదవ్ పాల్గొన్నారు.

◆ **ఘనంగా సాంగోళి రాయన్న జయంతి**



నారాయణఖేడ్: మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో మంగళవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో సాంగోళి రాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు దశరథ్ మాట్లాడుతూ స్వాతంత్య్ర పోరాటంలో రాయన్న కీలకపాత్ర పోషించారని తెలిపారు. సంఘం నాయకులు మారుతి, భూంగొండ, విష్ణు, మల్లేష్, సురేశ్ పాల్గొన్నారు.

◆ **విద్యార్థులకు బ్యాగులు పంపిణీ**



వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని భూత్కూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 40మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన డి.మోష ఉచితంగా స్కూల్ బ్యాగులు, టై, బెల్టులను ఎంపీపీ పత్రి క్రిష్ణవేణి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు సురేఖ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మణ్, ఎస్‌ఎంసీ చైర్మన్ నాగేష్, ఉపాధ్యాయురాలు శ్రీచర, పంచాయితీ కార్యదర్శి బీరప్ప, బీఆర్‌ఎస్ నాయకులు సంగమేశ్వర్, వినోద్, నర్సింలు పాల్గొన్నారు.

◆ **కేజీబీవీలో బాలిక చేరిక**

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణ పరిధిలోని సిద్దాపూర్ కాలనీలో చాపల పౌర్ణమి చదువు మానేసి ఆడుకోవడం, చెత్తసేకరిస్తున్న విషయం తెలుసుకొని మంగళవారం ఎంఈఓ దండు అంజయ్య బాలికను కేజీబీవీ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన అయన మాట్లాడుతూ ఆడపిల్లలను బడి మానిపించి పనులకు పంపిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



జహీరాబాద్ టౌన్: పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణానికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మొహియొద్దీన్, నాయకుడు ముర్తుజా పాల్గొన్నారు.



నారాయణఖేడ్‌లో..

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో..

మనూరు(నారాయణఖేడ్): మండల పరిధిలోని ఎన్‌జీ హుక్రాన గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సర్పంచ్ నర్సింహులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విఠల్‌రావు పాల్గొన్నారు.